సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 3 ఫిబ్రవరి 2024 : పేజీలు 9

# నిత్యం ప్రజల్లోనే ఉంటా

## ప్రజల కష్ట సుఖాల్లో తోడు ఉండేవాడే నిజమైన నాయకుడు

### ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజల్లో కాదు... ఎన్నికల తర్వాత కూడా ప్రజల్లో ఉంటూ, వారి కష్టసుఖాల్లో వెన్నంటి ఉండే నాయకుడే నిజమైన నాయకుడని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం 132- జీడిమెట్ల డివిజన్ నందు న్యూ వివేకానంద నగర్, ప్రసూన నగర్, శ్రీనివాస్ నగర్ ఫేస్ -1,2,3,4 లలో కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో రాజకీయం చేసే నాయకుడిగా కాకుండా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటానన్నారు. ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు మిగతా 2లో

# అభివృద్ధే లక్ష్యం

## బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చంపాపేట డివిజన్ పరిధిలోని న్యూ పద్మ నగర్ కాలనీ లో జరుగుతున్న బాక్స్ డ్రైన్స్ పనులను కాలనీ వాసులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బాక్స్ డ్రైన్స్ ఎత్తు తగ్గించాలని వారు సుధీర్ రెడ్డి ని కోరడం జరిగింది. అధికారులచే చర్చించి తరువాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే ఉదయ్ నగర్ కాలనీ బాక్స్ డ్రైన్స్ కూడా అతి త్వరలో జంక్షన్ దగ్గర కలపడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే పనులు నెమ్మదిగా సాగడం జరుగుతున్నాయి అని పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. మిగతా 2లో

# పరిశుభ్రత పాటించాలి

## జిల్లా కలెక్టరేట్ ప్రాంగణాన్ని-కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ కలెక్టరేట్ ఆవరణలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలన్ని పరిశుభత్రను పాటించవల్సిందిగా హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న వివిధ శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కార్యాలయంలో ఏక్కడైనా ఆపరిశుభ్రంగా ఉంటే,త్వరగా శుభ్రం చేయాలన్నారు. మిగతా 2లో

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజక వర్గంలో అభివృాఎద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. శుక్రవారం మియాపూర్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభివృాఎద్ధి పనులపై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ ఇంజనీరి ంగ్ విభాగం అధికారులు, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ , మంజుల రఘునాథ్ రెడ్డి , సింధు ఆదర్శ్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సాయి బాబా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్,శేరిలింగంపల్లి మిగతా 2లో

# అభివృద్ధి సంక్షేమం కోసమే పనిచేసే పార్టీ బీఆర్ఎస్ : మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల అభివృఎద్ధి సంక్షేమం కోసమే పనిచేసే పార్టీ బీఆర్ఎస్ అని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులంతా కలిసి కట్టుగా పనిచేయాలని మేయర్ కోలన్ నీలగోపాల్ రెడ్డి పిలువునిచ్చారు. నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించు కార్యాచరణపై శుక్రవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన డివ్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అందరూ సమావేశానికి తప్పక హాజరు కావాలని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రగతి నగర్ కేజీఆర్ కన్వెన్షన్ వద్ద సమావేశమై అక్కడి నుండి సమావేశ స్థలానికి చేరుకుంటామన్నారు. అక్కడ ఏర్పాటు



చేసిన భోజనం అనంతరం కేటీఆర్ సమావేశంలో పాల్గొంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో గౌరవ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో జన సమితిని బలోపేతం చేద్దాం




## గ్రేటర్ టీజేఎస్ అధ్యక్షుడు ఎం నరసయ్య

హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాదులో తెలంగాణ జన సమితి పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృఎషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అభిప్రాయ పడ్డారు. శుక్రవారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న లోక్సభ ఎన్నికలలో మతతత్వ శక్తులను ఓడించడానికి లౌకిక పార్టీలతో కలిసి పనిచేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బస్తీలలో గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి పని చేయాలని కోరారు. నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ సెల్ నగర అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అఫ్జల్, ఉపాధ్యక్షురాలు శాంతాబాయి, అధికార ప్రతినిధి రవికాంత్, నగర నాయకులు మెరుగు శ్రీనివాస్ యాదవ్, బి సురేష్ కుమార్, మొహమ్మద్ అశ్వక్, రాజు ,లక్ష్మణ్ , జైపాల్ రెడ్డి, పులిపాటి సుధాకర్ ,అజయ్ గౌడ్ ,కాకునూరి సుధాకర్, గోవింద్ సింగ్, సనత్ నగర్ రమేష్ మాణిక్యం, రసూల్, ఇస్మాయిల్ ,పాషా తదితరులు పాల్గొన్నారు

# హైటెక్స్‌లో ఘనంగా కొనసాగుతున్న కిసాన్ అగ్రి షో సంబరాలు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఈనెల 1వ తేదినుంచి 3వ తేదివరకు కొనసాగుతున్న కిసాన్ అగ్రి షో కార్యక్రమం అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా కిసాన్,తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం ఒప్పందంతో కొనసాగుతున్న మూడు రోజుల వర్క్ షాప్‌లో భాగంగా రెండో రోజు శుక్రవారం పలువురు ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ,మెప్మా,అర్బన్ ఎస్‌హెచ్.జి.ఎస్.ఈ.ఆర్.పి. అధికారులు,ఫర్మింగ్ నిపుణులు పాల్గొని ప్రసంగించారు. ప్రారంభంలో వికారాబాద్ జిల్లాలోని మోమిన్‌పేట్‌కు చెందిన మహిళా ఉత్పత్తిదారుల సంఘం గురించి మహ్మద్ అబ్దుల్ గఫూర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు ఏదుర్కొంటున్న సమస్యలను ఇచ్చిన సాంకేతిక సహాయం అనుభవాల గురించి వివరించారు. మహిళా ఆరోగ్యం,జీవనశైలీలో స్వయంగా సహాయ బృందాల ప్రాముఖ్యత మీద స్టేట్ మిషన్ కో–ఆర్డినేటర్ వై.సుజాత,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ –మెప్మాలుకూడ పాల్గొని ప్రసంగించారు. మహానగరంలో పేదరికం గురించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు,ఇస్తున్న రాయితీలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాల గురించి తగిన అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక,సామాజీక ప్రాముఖ్యత అంశంమీద సొసైటీ ఫర్ ఏలిమినేషన్ ఆఫ్ రూరల్ ప్రాపర్టీ డైరెక్టర్ వై. భారతి,కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ అధ్యక్షురాలు అలూరి లలిత,తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం అధ్యక్షులు డి. చక్రపాణి,ప్రభుత్వ ఉద్యాన అధికారి మంగాకూడ పాల్గొని ప్రసంగించారు.

# నిత్యం ప్రజల్లోనే ఉంటా

**మొదటి పేజి తరువాయి :**చేపట్టిన కృఎతజ్ఞత యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఏకగ్రీవ తీర్మానాలతో నా విజయాన్ని ఖరారు చేస్తూ గతంలో దేవేందర్ గౌడ్ పేరు మీద ఉన్న 70 వేల ఓట్ల మెజారిటీ గెలువును అధిగమిస్తూ 85,576 ఓట్ల మెజార్టీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, విజయ హరీష్, రమేష్, న్యూ వివేకానంద నగర్ కాలనీ వాసులు ఎన్. దాస్ గౌడ్, బి. రాం మోహన్ రావు, బి. శ్రీనివాస్ రావు, పిఎస్.నాయుడు, ఎమ్. సత్తయ్య గౌడ్, కే. శంకర్, ప్రసూన నగర్ కాలనీ వాసులు అధ్యక్షులు ఆర్. సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ.రమేష్, జి .గోపాల్ రెడ్డి, ఎం. రామచందర్, ఏవీఎస్ రెడ్డి, సుజాత, జి.లావణ్య, జి. శైలజ, శ్రీనివాస్ నగర్ ఫేస్ కాలనీ వాసులు జహంగీర్, ప్రభాకర్, ఈశ్వర గౌడ్, సతీష్, నరేందర్ రెడ్డి, సురేందర్ సింగ్, గోపాల్ రెడ్డి, సంపత్ పటేల్, సురేందర్, వెంకట్రావు, రామారావు, మాల్యాద్రి, రామ్ రెడ్డి, ఏషా గౌడ్, చంద్రం,శివ, సంపత్, శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే వరదనీటి ముంపు సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది అని తెలిపారు.ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని,అట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రజలకు కొంత అసౌకర్యం కలిగింది అని వారు కూడా అధికారులకు పూర్తిగా సహకరించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి,సీనియర్ నాయకులు సుంకోజు కృఎష్ణమాచారి,డివిజన్ అధ్యక్షులు ముడువు రాజిరెడ్డి,రవి ముదిరాజ్,మల్లేష్ గౌడ్,ఉమ మాహేశ్వర్,నగేష్,శివ,నిష్కాంత్ రెడ్డి,జగదీష్ కాలనీ వాసులు శ్రవణ్ కుమార్ రెడ్డి,యాదయ్య,విజయానంద్ రెడ్డి,నారాయణ రెడ్డి,ఆంజనేయులు,నగేష్,శ్రీనివాసులు,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించాలి

**మొదటి పేజి తరువాయి :**ప్రతి కార్యాలయంను కలియ తిరిగి అక్కడ ఉన్న వసతుల వివరాలను జిల్లా కలెక్టరు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, కార్యాలయాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంటే ఉత్సాహంగా పనిపై ప్రత్యేక దృష్టిని పెట్టేందుకు ఎంతో పనిచేస్తుందన్నారు. అధికారులందరు సమన్వయంతో తన పేషినే కాకుండా మిగతా సిబ్బంది పరిసరాలనుకూడ పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు ఎన్. మధుసూదన్,డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**మొదటి పేజి తరువాయి :**సర్కిళ్ల పరిధిలోని ఆయా డివిజన్లలలో అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే చెప్పట్టాలని అధికారులకు సూచించారు. పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలన్నారు. ఎస్ ఈ శంకర్ నాయక్, ఈఈలు శ్రీనివాస్ , శ్రీకాంతిని, డీఈ లు రమేష్, దుర్గాప్రసాద్, శిరీష, విశాలాక్షి , ఏఈలు రమేష్, సునీల్, జగదీష్, ప్రశాంత్, ప్రతాప్, సంతోష్ రెడ్డి, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్, రికాన్స్టిట్యూషన్ ఆఫ్ స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్‌గా బొంతు హరికృష్ణ



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బొంత హరికృఎష్ణను బోరబండ రైల్వే స్టేషన్, రికాన్స్టిట్యూషన్ ఆఫ్ స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ గా ఐ.ఎస్.ఆర్ మూర్తి. అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వేచే నియమించబడ్డారు. ఈ పదవిలో కొనసాగినంత కాలం అల్లాపూర్ రైల్వే స్టేషన్ యొక్క అభివృఎద్ధి కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలో జరగాలని ఐ.ఎస్.ఆర్ మూర్తి సూచించారు. ఈ అవకాశం నాకు కల్పించినందుకు సికింద్రాబాద్ డివిజన్ మేనేజర్ వైఎస్ఆర్ మూర్తికి ధన్యవాదాలు తెలువుకుంటూ నా పదవి కాలంలో ఎలాంటి అవినీతి జరగకుండా లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా కొనసాగుతానని ఆశిస్తున్నట్లు బొంత హరికృఎష్ణ అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తెలిపారు ఈ నియామకానికి నా పేరును ప్రతిపాదించినటువంటి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరిచంద్ర రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దాం : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంటరీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానందలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృాఎద్ధి చెందిందని, చేసిన అభివృాఎద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవ్వనున్నారని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కాగా శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నందు మేయర్, కొంపల్లి దుండిగల్ మున్సిపాలిటీలు చైర్మన్ల ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జంట సర్కిళ్ల డివిజన్లలో కార్పొరేటర్లు, స్థానిక అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి ఎంపికైన చిల్పకుంట్ల మహిళా అభినందనలు తెలిపిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్స్ ఫలితాల్లో సూర్యాపేట జిల్లా నుతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన వులుసు శోభ ఎంపికైంది. హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శోభకు స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. పస్తాల గ్రామానికి చెందిన వుల్సు సోమలింగయ్య, సుగుణమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు దంపతులిద్దరూ సాధారణ రైతు పిల్లలని కష్టపడి చదివించారు. చిన్న కూతురు శోభ చిన్నతనం నుండి చదువుల్లో చురుకుగా ఉండేది, ప్రాథమిక మరియు ఉన్నత విద్యాభ్యాసం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసింది. అనంతరం సూర్యాపేట లోని చందన నర్సింగ్ ఇన్స్టిట్యూట్ లో జీఎన్ ఎమ్ పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిరాలుగా గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తుంది. ఇప్పుడు స్టాఫ్ నర్స్ ఉద్యోగం రావడం చాలా సంతోషం కలిగించిందని తన నాన్న కోరుకున్న ఆశయం నేటికీ నెరవేరిందని హర్షం వ్యక్తం చేసింది. సాధారణ రైతు కుటుంబం నుండి ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శోభకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



అండగా నిలిచిన కుటుంబం..శోభకు మొదటి నుంచి ఆమె కుటుంబ సభ్యులు అండగా నిలిచారు. ఈమె తోడ ముగ్గురు అక్కలు అండగా నిలిచారు. వీరితోపాటు ఆమె పెద్దమ్మ పెదనాన్న కూడా అన్ని రకాలుగా చేయూత ను అందించారు. చిన్నతనంలోనే వివాహమైన చేసుకున్న భర్త అండగా నిలిచాడు. తన చదువుల దగ్గర నుంచి పిల్లల సంరక్షణ వరకు తానున్నానంటూ భరోసా ఇచ్చాడు. స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం పొందేందుకు అహర్నిశలు శ్రమించిన ఆమెకు ఆమె భర్త పూర్తి సహాయ సహకారాలు అందించారు. అందుకే తాను అనుకున్న లక్ష్యాలను చేరుకున్నానని శోభ గర్వంగా చెబుతుంది. తన పెదనాన్న వుల్సా వీరాస్వామి,పెద్దమ్మ సత్తమ్మ అక్కలు మంజుల, ఉమా, వినిత,తన భర్త పరమేశ్ సహకారం జీవితంలో మరువలేనిదని కన్నీటి పర్వంతమయ్యారు.

## కలిసికట్టుగా పనిచేద్దాం.. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేద్దాం : శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ :

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులంతా కలిసి పని చేసి మల్కాజ్ గిరి పార్లమెంట్ లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దామని శంభీపూర్ క్రిష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 1:00 గంటలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ బహదూర్ పల్లిలోని మల్కాజ్ గిరి పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి జరగనున్నదని, ఈ సమావేశానికి బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఆదేశాల మేరకు గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం దుండిగల్ మునిసిపాలిటీ కార్యకర్తల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ నేడు జరగనున్న సభను పార్టీ కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అనుబంధ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి శిక్ష విధించిన కోర్టు

### బహదూర్ పురా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణా కుమార్ వెల్లడి



చార్మినార్, మేజర్ న్యూస్:డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి కోర్టు శిక్ష విధించినట్లు బహదూర్ పురా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణా కుమార్ వెల్లడించారు. నాంపల్లి మనోరంజన్ కాంప్లెక్స్ లోని ఎంఎం కోర్టు న్యాయమూర్తి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఎనిమిది మందికి శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. ఈ డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో ఒకరికి 8 రోజుల శిక్షతోపాటు జరిమానా, నలుగురికి 4 రోజుల శిక్షతోపాటు జరిమానా ముగ్గరికి రెండు రోజుల శిక్షతోపాటు జరిమానా విధించినట్లు ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణా కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని వాహనదార్లకు ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణా కుమార్ సూచించారు.

## ప్రజా సమస్యలపై అంకిత భావంతో పనిచేస్తా : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై అంకిత భావంతో పనిచేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు కుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. అలాగే కాలనీలలో చేపట్టవలసిన అభివృాఎద్ధి పనులపై సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గంలో నూతనంగా చేపట్టవలసిన అభివృాఎద్ధి పనులపై వ్యయ ప్రణాళికలను రూపొందించాలని అధికారులను అదేశించారు.

## జామాబాద్ ముద్దుబిడ్డ బాక్సర్ మహ్మద్ హుసముద్దీన్‌కు రెండు లక్షల చెక్కును అందజేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర నిజామాబాద్ ముద్దు బిడ్డ బాక్సర్‌గా ఎంతో పేరు,ప్రఖ్యాతలు సంపాదించుకున్న మహ్మద్ హుసముద్దీన్‌కు డెస్టినీ గ్రూప్ ప్రకటించిన రెండు లక్షల చెక్కును శుక్రవారం టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ చేతులమీదుగా జిల్లా కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా మహ్మద్ ఏత్తేషాముద్దీన్,రతన్‌కుమార్‌లకు అందజేశారు. రానున్న రోజుల్లో భారతదేశానికి పేరు,ప్రతిష్టలు సంపాదించాలని మనసారా భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపపెట్ డివిజన్ పరిధిలోని కర్మంఘట్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండలరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. కర్మన్ ఘాట్, మెజర్ న్యూస్

**CHANGE OF NAME**

I MATTA MAMTHA REDDY, ADDRESS, PLOT NO 169, SRINIVAS NAGAR COLONY, ECIL POST,KAPRA, MEDCHAL-MALKAJGIRI DIST.PIN-500062.CHANGED MY NAME AS MATTA MAMTHA,W/O MATTA RAJESHWAR REDDY

# విహెచ్‌పి సాహిత్యాన్ని అందుకున్న వెంకయ్య నాయుడు

- పుల్లారెడ్డి అభినందనీయులు
- ఏబీవీపీ సాందీపని గుర్తు చేసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న వెంకయ్య
- మధురమైన విహెచ్‌పి మిఠాయిలు అందరికీ పంచమని ఆదేశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేసింది. వెంకయ్య నాయుడుకి భారత రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అవార్డు వరించిన శుభ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర బృఎందం ఘనంగా సత్కరించింది. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బృఎందం భాగ్యనగర్ లోని వెంకయ్య నాయుడు ఇంట్లో వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. విశ్వహిందూ పరిషత్ సాహిత్యం( లక్ష యువ గల గీతార్చన, భగవద్గీత, విశ్వహిందూ పరిషత్ సర్ణోత్సవ ప్రత్యేక సంచిక, జాగృఎతి పత్రిక అయోధ్య రామ జన్మభూమి ప్రత్యేక సంచిక) అందజేసింది. ఈ సందర్భంగా పుస్తకాలు సంతోషంగా అందుకొని విశ్వహిందూ పరిషత్ ను అభినందించారు. పుస్తకాలను పరిశీలించి అందులో ఉన్నవారిని గుర్తించి వారి వివరాలు గుర్తు చేశారు. అనంతరం మిఠాయి అందించడంతో పుల్లారెడ్డి స్వీట్స్ తీసుకు వచ్చారా..? అంటూ ఆప్యాయంగా అడిగారు. పుల్లారెడ్డి లెజెండ్.. చాలా గొప్పవారు. అప్పట్లో విశ్వహిందూ పరిషత్ కు వారు చాలా అండగా నిలబడ్డారు అని నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. విశ్వహిందూ పరిషత్ వారి మిఠాయిలు మన వాళ్ళందరికీ పంచండి అంటూ తమ సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా మాతో పాటు వచ్చిన ఏబీవీపీ కార్యకర్త సాందీపని పూర్వ అసోసియేట్ ఎడిటర్ మధును పరిచయం చేయగా సాందీపని నడుస్తుందా అంటూ నాటి రోజులను గుర్తు చేశారు.అప్పట్లో నేను ఏబీవీపీ లో పనిచేసే రోజుల్లో సాందిపనికి రెగ్యులర్ గా ఆర్టికల్స్ రాసేవాడిని, పత్రిక మొత్తం చదివేవాడిన అంటూ పాత రోజులను నెమరి వేసుకున్నారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్, డాక్టర్ రాంసింగ్, రాష్ట్ర సహ కార్యదర్శి శ్రీ భాను ప్రసాద్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, దుర్గా వాహిని రాష్ట్ర సంయోజక్ వాణి సక్కుబాయి, పూర్వ ఏబీవీపీ కార్యకర్త మధు కలిసి వెంకయ్య నాయుడుని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వెళ్లిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా వారి పూర్తి వివరాలు, స్వగ్రామం అడిగి తెలుసుకున్నారు వెంకయ్య నాయుడు. ఉప రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించిన నాయుడు భారతీయ జనతా పార్టీ అఖిల భారత అధ్యక్షులుగా, కేంద్ర మంత్రివర్యులుగా పార్టీకి అనేక విధాలుగా సేవలందించారు. బాల్యం నుంచే జాతీయ భావాలు పనికి పుచ్చుకున్న నాయుడు తన ప్రతిభతో అత్యున్నత పదవులు చేపట్టడం విశేషం. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం, ఆర్థికంగా వెనుకబడిన వ్యవస్థ నుంచి వచ్చిన వెంకయ్య నాయుడు గారు జాతీయ వాద సిద్ధాంతాన్ని నమ్ముకుని పనిచేసి భారత రాజకీయాలలో ఓ కీలక శక్తిగా ఎదగడం గొప్ప విశేషం. అతి సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన నాయుడు భారత రాజకీయాలలో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న మహనీయులు. గ్రామీణ ప్రాంతం నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి భారత రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిన గొప్ప రాజా నీతజ్ఞుడు వారు. వారి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అందజేసి సత్కరించడం వారు విదేశానికి చేసిన సేవలకు సాక్షాత్కారంగా చెప్పవచ్చు. వారు తెలుగు ప్రజలకే కాదు, భారత ప్రజలు గర్వపడే రీతిలో దేశానికి సేవలందించిన శుభ సందర్భంగా మరోసారి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఇంద్రవెల్లి సభకు తరలి వెళ్లిన సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కాంగ్రెస్ సైనికులుగా.. కొమురం భీముని సాక్షిగా.. రేవంతన్న సారథిగా ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభ ఆని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గత పది సంవత్సరాలుగా కెసిఆర్ అరాచక దోపిడీ నిరంకుషత్వ పాలనకు ప్రజలు ముగింపు పలకగా ఆ మలినాలన్నీ శుద్ధి చేయుటకు జరిగిన ఇంద్రవెల్లి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణ సభ.టీపీసీసీ అధ్యక్షుడిగా ఇంద్రవెల్లిలో ప్రజా యాత్ర మొదలుపెట్టిన రేవంత్ రెడ్డి , ముఖ్యమంత్రిగా పునర్నిర్మాణ భారీ బహిరంగ సభను ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణాన్ని యజ్ఞంగా చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఇంద్రవెల్లిలో పలు అభివృఎద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

# 'ప్రైడ్ ఆఫ్ ఇండియా'గా సోనాలికా ట్రాక్టర్స్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశం నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ ప్రపంచ స్థాయిలో 'ప్రైడ్ ఆఫ్ ఇండియా'గా నిలిచింది. తన హెవీ డ్యూటీ ట్రాక్టర్లతో అత్యున్నత కస్టమర్ సంతృఎప్తి, శ్రేయస్సును విజయవంతంగా అందిస్తోంది. జనవరి'24లో 15.6% మొత్తం మార్కెట్ వాటాను సాధించి 9,769 మొత్తం ట్రాక్టర్ల విక్రయిం చింది. దీనితో, కంపెనీ భారతీయ ట్రాక్టర్ పరిశ్రమలో అమ్మకాల వృఎద్ధిని నమోదు చేసిన ఏకైక ట్రాక్టర్ బ్రాండ్గా మారింది.రైతులు శ్రేయస్సు కోసం కొత్త మార్గాలను పొందడానికి ఎప్పుడూ వెనుకబడకుండా సోనాలికా నిరంతరం చూసుకుంటుంది. పరిశ్రమలో అత్యంత శక్తివంతమైన ఇంధన సామర్థ్యం కలిగిన ఇంజిన్లు, అతిపెద్ద మల్టీ-స్పీడ్ ట్రాన్స్మిషన్ ఎంపికలతో ఇంటెలిజెంట్ 5 జి హైడ్రాలిక్స్ వంటి కొత్త తరం సాంకేతికతలతో హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణిని నిరంతరం అప్గ్రేడ్ చేయడం రైతులకు వారి వ్యవసాయ అవసరాలను ఆప్టిమైజ్ చేయడానికి మరియు ఎక్కువ ఉత్పాదకతను సాధించడానికి అనేక ఎంపికలను ఇచ్చింది. ఇప్పటికే కంపెనీకి మంచి డివిడెండ్లు వస్తున్న హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణిపై 5 సంవత్సరాల వారంటీని ప్రవేశపెట్టడంతో పాటు ట్రాక్టర్ ధరలను తన వెబ్సైట్లో ప్రదర్శించడం వంటి సంస్కరణాత్మక చర్యలను కూడా తీసుకుంది.ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, మా అద్భుతమైన జనవరి 24 పనితీరు 2.3 శాతం పాయింట్ల గణనీయమైన మార్కెట్ వాటాతో అత్యధికంగా 15.6% మార్కెట్ వాటాతో గుర్తించబడింది.

# విద్యార్థి దశ నుండే చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలి

## రిటైర్డ్ డీఐజీ సుధాకర్,టియూడబ్లూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్

కొండాపూర్,మేజర్ న్యూస్ : మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచంలో నిలదొక్కు కోవాలంటే విద్యార్థి దశ నుండే చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని రిటైర్డ్ డి ఐ జి సుధాకర్,టియూడబ్లూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు అన్నారు. కొండాపూర్ లోని న్యూ బ్లూమ్స్ పాఠశాలలో 75వ రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా అభ్యసించినప్పుడే మెరుగైన ఫలితాలు చూరగొంటారని, విద్యతో పాటు క్రీడలు, ఎన్ సి, సి వంటి వాటి పట్ల కూడా దృఎష్టిని కేంద్రీకరించాలని కోరారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వివిధ రంగాల్లో వారిని తీర్చి దిద్దే విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కిరణ్, ప్రిన్సిపాల్ లల్లి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ తన నివాసంలో శుక్రవారం డివిజన్ పరిధిలోని విద్యుత్ సమస్యలపై సిబ్బంది కరుణాకర్,సూపర్ వైజర్ రాకేష్, టెక్నీషియన్ శ్రీనివాస్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు కాలనీలో ఉన్న పెండింగ్ కరెంట్ పోల్స్ మరియు నూతన కాలనీల అవసరమైన విద్యుత్ లైన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరెంట్ కోతలు ఏర్పడకుండా, ప్రజలు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె విద్యుత్ అధికారుల ను ఆదేశించారు.

# గవర్నర్‌ను కలిసిన నక్క సోదరులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు నక్క ఉమేష్‌కుమార్ యదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, గుండా గోవర్ధన్ లు మర్యాద పూర్వకంగా కలిసి భగవద్గీతను అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ

## నక్క ఫౌండేషన్ సేవలను వివరించిన నక్క శ్రీనివాస్ యాదవ్
## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి

పాఠశాలలను బలోపేతం చేయాలని దానికి అనుగుణంగా వచ్చే బడ్జెట్ సమావేశాలలో అత్యధిక నిధులు కెటాయించి ప్రోత్సహించాలని ఈ సందర్భంగా నక్క సోదరులు గవర్నర్‌ను కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయి మౌళిక వసతులతో పాటు, సబ్జెక్ట్ కు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తండా, తండాకు బడులు తెరవాలన్న ఆశయం గొప్పదని, ఆ ఆశయం నెరవేర్చడంలో ఆచరణాత్మకంగా అడుగులు వేయాలని దీనికి తమరి సూచన ఎంతో అవసరమని గవర్నర్‌కు వివరించారు. తమ నక్క ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తగు ప్రోత్సాహం అందించడమే కాకుండా పాఠశాలల్లో కావాల్సిన మౌళిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని గవర్నర్‌కు నక్క సోదరులు వివరించారు.

# విదేశాల్లో చదువు కోసం దళారీల చేతుల్లో మోసపోవద్దు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : యుఎస్ఏ లోని ఎల్మ్హర్స్ట్ విశ్వవిద్యాలయంలో అవకాశాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఓరియంట్ స్పెక్ట్రా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యుఎస్ఏ లోని ఎల్మ్హర్స్ట్ విశ్వవిద్యాలయంలో అందుబాటులో విద్యావకాశాలు గురించి విద్యార్థులకు పూర్తి అవగాహనా కల్పించే లక్ష్యం తో ఒక అవగాహనా కార్యక్రమాన్ని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్. శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఓరియంట్ స్పెక్ట్రా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్మ్హర్స్ట్ యూనివర్శిటీ ప్రెసిడెంట్ ట్రాయ్ వానాకెన్ మరియు ఇండియా కంట్రీ మేనేజర్ శమనీష్ బాలాజీ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్లోబల్ స్టూడెంట్ కమ్యూనిటీకి ఉపయోగపడే ఎల్మ్హర్స్ట్ యూనివర్సిటీ యొక్క అత్యాధునిక కోర్సుల వివరణాత్మక అంశాలను వెల్లడించటం తో పాటుగా చైతన్యవంతమైన క్యాంపస్ జీవితంలో అవసరమైన అంశాలు, స్కాలర్షిప్లకు సంబంధించిన పలు అంశాలు, ఆర్థిక అడ్డంకులను తగ్గించడంలో ఎల్మ్హర్స్ట్ విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను భారతీయ విద్యార్థులకు దరఖాస్తు రుసుము మినహాయింపులు మరియు ప్రవేశ ప్రక్రియను




క్రమబద్ధీకరించడం సహా పలు ఉపయుక్తమైన అంశాల గూర్చి భారతదేశం మరియు ఎల్మ్హర్స్ట్ విశ్వవిద్యాలయం మధ్య విద్యా సంబంధాలను బలోపేతం చేయడానికి భవిష్యత్ సహకార ప్రయత్నాల కోసం చురుకైన ప్రణాళికను సైతం ఈ సమావేశం లో చర్చించారు. ఈ సదర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా విదేశాలకు వెళ్లే విద్యా ర్థులు ముందే అక్కడ పరిస్థితులు ఎంటి ఏలాంటి ఫీజు రీయిం బర్స్మెం ట్ ఉన్నాయి ఎంత కర్చు అవుతుంది అనే విషయాలపై అవగాహన కలిగి ఉండాలి లేదంటే చాలా ఇబ్బంది పడవల్సివస్తుం ది.తెలుగు రాష్ట్రా లలో విద్యార్థులు ఎక్కువగా విదేశాలకు వెళ్ళడం జరుగుతుంది కాబట్టి తగిన జాగ్రత్తలు అవసరం అని అన్నారు

# లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం మాత్రమే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

## - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బడ్జెట్ ఆద్యంతం రాజకీయ ఉపన్యాసాన్ని తలపించింది, వోట్ ఆన్ బడ్జెట్ కాదు ఓట్ల బడ్జెట్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణలోని పెండింగ్ అంశాల గురించి, పారిశ్రామిక పార్కుల కేటాయింవు, సింగరేణి ఐఐటీ హైదరాబాద్, మణుగూరు ప్లాంట్లకు నిధుల కేటాయింవు గురించి ఏ మాత్రం ప్రస్తావన లేనేలేదని అసలు తెలంగాణ ఊసే లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై మరోసారి వివక్షతను చాటుకుందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విమర్శించారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు ఎప్పటిలాగే మొండి చేయి చూపించిందని కేవలం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోసం మాత్రమే బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ నిరాశ, నిస్పృహలతో కూడుకున్నదని, బడ్జెట్ లో సామాన్యుడికి మొండి చెయ్యి చూపారన్నారు. బడ్జెట్ ప్రసంగం సొంత డబ్బాలా ఉందని, పదేళ్లలో అది చేసాం ఇది చేసాం అని అన్నారు. లేనిపోని గొప్పలు చెప్పుకునే ప్రయత్నం తప్ప ఏమి లేదన్నారు. ఆద్యంతం రాజకీయ ఉపన్యాసాన్ని తలపించిందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం నిరుద్యోగం పతాక స్థాయికి చేరుకున్నాయని, నియంత్రణ చేసే దిశగా బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. రైతులకు, వ్యవసాయానికి ఉపయోగపడే విషయాలు లేవన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో పేదల సొంతింటి కల నెరవేరలేదని దేశంలోని పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని బీజేపీ 2014 ,2019 ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిందని విమర్శించారు. పదేళ్లు గడిచిన పూర్తి చేయలేదని ఇప్పుడు ఎన్నికల లబ్ది కోసమే వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో సొంతింటి కళను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందని అని సత్యం శ్రీరంగం విమర్శించారు.


# తెలంగాణ హిందీ ప్రచార సభ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులు కే రామచందర్, కార్యదర్శి ఏకే రాజు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ హిందీ ప్రచార సభ నూతన అధ్యక్షుడుగా కే.రామచందర్, కార్యదర్శిగా ఏకే రాజులు ఎన్నికయ్యారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ హిందీ ప్రచార సభ సంయుక్త కార్యదర్శిగా కాల్వ సరిత, కోశాధికారిగా రామ్మోహనాచార్యులు, పరీక్షా సంచాలకులుగా మల్లారెడ్డి, ప్రచార సంచాలకులుగా శ్యామ్ సుందర్, కార్యవర్గసభ్యులుగా విజయ్ వాగ్మోడే, రవి, ప్రతిభా మెహర్, దినేష్ అర్యలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావడే, ప్రధాన కార్యదర్శి గైబువల్లి, పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ వురి తదితరులు ఘనంగా సత్కరించారు. హిందీ భాషాభివృద్ధికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులను కోరారు.



# బంజారాహిల్స్ నూతన ఎస్.హెచ్.వోగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్ర



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : జారాహిల్స్ నూతన ఎస్.హెచ్. ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. రాఘవేంద్ర. 2009 బ్యాచ్ కి చెందిన రాఘవేంద్ర తన సర్వీస్ లో ఎస్.ఐ గా ఇప్పటి వరకు ఉప్పల్, రాయ దుర్గం, నార్సింగి లలో పని చేశారు .2019 లో పదోన్నతి పొందిన తర్వాత ఇంటిలిజెన్స్ లో 3 సంవత్సరాలు విధులు నిర్వహించారు.ఆ తదనంతరం హైదరాబాద్ కమిషనరేట్ కి బదిలీ పై వచ్చి ఐటి సెల్ లో 2 సంవత్సారాలు గా పని చేస్తూ మొదటి సారి గా లా అండ్ ఆర్డర్ లో పోస్టింగ్ పై బంజారా హిల్స్ కి వచ్చాడు. బాధితుల కు చట్టప్రకారం దక్కాల్సిన సహాయం అందజేయడం తన మొదటి ప్రాధాన్యత అని, చట్టం అమలులో ఎలాంటి సవాళ్ళను అయినా ఎదుర్కొంటానని అయన తెలిపారు. బాధితులు సహాయం కోసం నేరుగా తనను ఏ సమయం లో నైనా సంప్రదించవచ్చు అని ఆయన మీడియా ప్రతినిధులద్వారా సామాన్య ప్రజలకు తెలిపారు.



కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు రాంప్రతాప్ రాయ్ శ్రీవాత్సవ్ మాజీ సీఎం కేసీఆర్ను కల్సారు. గురువారం ప్రమాణస్వీకారానికి హాజరైన కేసీఆర్ను కల్సారు. పూర్తిస్థాయిలో కోలుకోవాలని రాంప్రతాప్రాయ్ శ్రీవాత్సవ్ ఈ సందర్భంగా తెలిపారు.జాతీయరాజకీయాల్లో కేసీఆర్ తనదైన ముద్రవేయాలని లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచూపాలని రాంప్రతాప్రాయ్ శ్రీవాత్సవ్ ఆకాంక్షించారు. **–ముషీరాబాద్/మేజర్న్యూస్**

# కుల గణన జరగాలి



ముషీరాబాద్/మేజర్ న్యూస్ : కుల గణన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, జాతీయ స్థాయి కుల గణనను డిమాండ్ చేస్తూ జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్. ఓ యూ లో నిర్వహించారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కులగనణ చేసి సంపూర్ణ సామాజిక న్యాయం అందిస్తామని చెప్పిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ అదేవిధంగా కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం వెంటనే జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఓయూ మరియు హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయల సంయుక్త విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ముందు జన గణనలో కులగనణ చేయాలని, కేంద్రంలో ఓబీసీ జనగణన పై ఎటువంటి నిర్ణయం తీసుకొని బిజెపి పార్టీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ★ నినాదాలు చేస్తూ అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. అట్టడుగు వర్గాల సాధికారత కోసం సమర్థవంతమైన ప్రజా విధానాలను, సంక్షేమ పథకాలను రూపొందించి సంపూర్ణ సామాజిక న్యాయం సాధించే అవకాశం ఉందని ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.ఈ మీడియా సమావేశానికి విశిష్ట అతిథులుగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.గణేష్, జాతీయ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ హాజరై మీడియా సమావేశంలో ప్రసంగించారు ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింత గణేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రభుత్వ విధానాలు రూపొందించడంలో కుల గణన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని వారు అన్నారు అదేవిధంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కులగణనపై నిత్యం వివిధ వేదికలపై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగనణ కై కృషిచేసిన రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కులగనగా నిర్ణయాన్ని అనుసరించాలని, ఒబిసిలు మరియు ఇతర అణగారిన వర్గాల సంక్షేమం కోసం జాతీయ స్థాయి కుల గణనను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బిజెపి

## - ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : చండీగఢ్ మేయర్ ఎన్నికను బీజేపీ పట్టపగలు 'లూటీ' చేయడం తీవ్ర ఆందోళనకరం అని, రాజ్యాంగ విరుద్ధంగా జోక్యం చేసుకొని ప్రజాసామాన్యాన్ని ఖూనీ చేసారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు శుక్రవారం లిబర్టీ , రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... కేవలం చిన్న రాష్ట్రమైన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ ఇంత తక్కువ స్థాయికి దిగి ఫోర్జరీ, అక్రమాలకు పాల్పడగలిగితే, దేశ సార్వత్రిక ఎన్నికలలో ఏ స్థాయికైనా దిగజారి అక్రమాలకు పాల్పడగలదని నేడు నిరూపితం అయిందని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని ఆందోళన వ్యక్తం చేసారు. చండీగఢ్ మేయర్ ఎన్నిక సందర్భంగా మెజార్టీలో ఉన్న ఆప్ - కాంగ్రెస్ ఇండియా కూటమి ఓట్లను గల్లంతు చేయడం, ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పేపర్లను ట్యాంపరింగ్ చేయడం వంటి అవకతవకలకు పాల్పడి దొడ్డి దారిన విజయం సాధించేందుకు, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీ చేసి బీజేపీ చరిత్ర సృష్టించిందని మండిపడ్డారు. బీజేపీ ఒత్తిడితో అవకతవకలకు పాల్పడ్డ ప్రిసైడింగ్ ఆఫీసర్ ను అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, చండీగఢ్ మేయర్ ఎన్నికను వెంటనే రద్దు చేసి, పారదర్శకంగా ఎన్నిక పక్రియను నిర్వహించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు.

# అన్‌మాస్క్ క్యాన్సర్'ని ప్రారంభించిన అపోలో

## ఈ ప్రచారం సమాజంలో..సమానత్వం ,సానుభూతి యొక్క సంస్కృతిని పెంపొందిస్తుంది



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: క్యాన్సర్ను జయించిన తర్వాత జీవితాన్ని అర్థవంతమైన అన్వేషణలో, అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యాన్సర్ వాస్తవాలను బహిర్గతం చేయడానికి, అపోహలను తొలగించడానికి సమాజంలో సానుభూతిని పెంపొందించడానికి 'అన్మాస్క్ క్యాన్సర్'ను ప్రారంభించింది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సమీపిస్తుండటంతో, క్యాన్సర్ ను జయించిన వారు అనుభవించే దురదృష్టకర వివక్షను పరిష్కరించడానికి ఏసిసిలు సాహసోపేతమైన చొరవ తీసుకుంటాయి.'అన్మాస్క్ క్యాన్సర్' క్యాన్సర్ ను జయించిన వారి అనుభవాలను వివరిస్తుంది. వారు అద్భుతమైన నైపుణ్యాలు, అర్హతలను ప్రదర్శించినప్పటికీ, వారి క్యాన్సర్ చరిత్రతో ముడిపడి ఉన్న సామాజికపక్షపాతాలను ఎదుర్కొంటారు. ఈ ప్రచారం పక్షపాతం యొక్క విస్తృతమైన భయాన్ని వెలుగులోకి తీసుకువస్తుంది, వ్యక్తులు తమ జీవితంలోని ఈ కీలకమైన అంశాన్ని దాచిపెట్టేలా చేస్తుంది. తద్వారా వివక్షను ఎదుర్కొంటు న్నఅసంఖ్యాకమైన ఇతరుల అనుభవాలను ప్రతిధ్వనిస్తుంది. ఈ 'అన్మాస్క్ క్యాన్సర్' చొరవ జీవితంలోని వివిధ అంశాలలో వివక్ష యొక్క తీవ్ర ప్రభావాన్ని చూపే బలవంతపు సామాజిక ప్రయోగ వీడియోను అందిస్తుంది. సామాజిక, కార్పొరేట్ ప్రదర్శన-సంబంధిత సందర్భాలలో పక్షపాతాలను ఎదుర్కొంటున్న వ్యక్తు లను ప్రదర్శిస్తూ, వారి కుటుంబాలు స్నేహితుల నుండి తమకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలువుతూ, క్యాన్సర్ ను ధైర్యంగా ఎదుర్కొన్న వారిని చూపించడంతో వీడియో ముగుస్తుంది. కార్పొరేట్ సెక్టార్తో సహా సమాజంలో అవగాహన పెంచడానికి, అర్థవంత మైన పరివర్తనను ప్రేరేపించడానికి, 'అన్మాస్క్ క్యాన్సర్' చొరవను విస్తరించాయి. అదనంగా, క్యాన్సర్ సెన్సిటైజేషన్ సెషన్, ఆంకాలజిస్టులు ప్రాణాలతో బయటపడిన వారి నేతృత్వంలో ప్రవేశపెట్టబడుతుంది. ఈ సెషన్ వ్యాధిని అర్థం చేసుకోవడానికి, కళంకాలను తొలగించడానికి సానుభూతిని పెంపొందించడానికి అవకాశాన్ని అందిస్తుంది. ఆన్లైన్,ఆఫ్లైన్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది, సెషన్ పాల్గొనేవారికి, ఔత్సాహికులకు వారి జీవితాలు సమాజంలో సానుకూల మార్పులను పెంపొందించడానికి ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిశ్చితార్థం ప్రజలలో సమానత్వం, సానుభూతి యొక్క సంస్కృతిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. ఈ సందర్భంగా డైరెక్టర్ సీనియర్ కన్సల్టెంట్, అపోలో క్యాన్సర్ సెంటర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ..మా లక్ష్యం ప్రపంచ స్థాయి వైద్య సంరక్షణను అందించడానికి మించినదని తెలిపారు. చరిత్రతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి యొక్క హక్కుల కోసం మేము విశ్వసిస్తున్నాం . 'అన్మాస్క్ క్యాన్సర్' అనేది క్యాన్సర్ బారి నుండి బయటపడ్డ వారికి మద్దతునిచ్చే, ఉద్ధరించే సమాజాన్ని రూపొందించడంలో మా అంకిత భావానికి నిదర్శనం అన్నారు. క్యాన్సర్ నుండి బయటపడిన మిస్టర్ ఉమేష్ సత్వాని తన భావాలను వ్యక్తం చేశారు.. వివక్షకు భయపడి నా క్యాన్సర్ చరిత్రను దాచిపెట్టడం సంవత్సరాలు గా నేను మోస్తున్న భారం.'అన్మాస్క్ క్యాన్సర్' నాకు నా కుటుంబ సభ్యులకు మా కథనాన్ని పంచుకోవడానికి ,ఇతరులను కూడా అలా చేయడానికి ప్రేరేపించడానికి అవకాశాన్ని అందించింది. క్యాన్సర్ బతికి ఉన్నవారి బలం అని పేర్కొన్నారు. స్థితిస్థాపకతను సమాజం గుర్తించాల్సిన సమయం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అపోలో క్యాన్సర్ సెంటర్,ఉపాధ్యాయ కన్సల్టెంట్, రేడియేషన్ ఆంకాలజీ డాక్టర్. ప్రశాంత్, హెడ్ నర్సు, కెమోథెరపీ డి సునీత కుమారి పాల్గొన్నారు.

## ప్రముఖ నటులు బ్రహ్మానందకు కృష్ణాదిశేషు శుభాకాంక్షలు



వనస్థలిపురం, మేజర్న్యూస్ః ప్రముఖ నటులు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత, గిన్నిస్ బుక్ రికార్డ్ హోల్డర్ డా బ్రహ్మానందను వారి స్వగృహంలో ఫిలిం అనలిటికల్ అం డ్ అప్రిసియేషన్ సొసైటీ, ఇంటర్నేషనల్ తెలుగు మూవీ అసోసియేషన్ అధ్య క్షు డు సంస్కృతి రత్న డా. ధర్మారావు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, ప్రముఖ వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు పెంటపాటి లు కలిసి శాలువా, మకుటం తో సత్క రించి తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని క్యాలెండర్‌ను బహుకరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నటుడుగా లక్షల మంది అభిమానుల ఆద రాభి మానాలు చూరగొన్న నటులు బ్రహ్మానందం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్న త శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా కృష్ణాదిశేషు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పద్యనాటక ప్రదర్శన



ముషీరాబాద్/మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ /ఏటీఎమ్-వార్షికోత్సవం సందర్భంగా భారత్ వికాస్‌పరిషత్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి .శ్రీకృష్ణ నృత్యాలయం ఆధ్వర్యంలో 'భువిలో రామమయం' నృత్యరూపకం ప్రదర్శించారు. జక్కాశ్రీకృష్ణ శిష్యబృందం ఈ నృత్యరూపకాన్ని ప్రదర్శించింది. శ్రీకృష్ణరాయబారం పద్యనాటకాన్ని కళాకారులు ప్రదర్శించారు. డాక్టర్. నామా చంద్రబాబునాయుడు పద్యనాటకానికి సంగీతాన్ని అందించారు. టి.వీరబ్రహ్మం(డోలక్),బి. పరమేశ్(ఆహార్యం) ,రఘు(రంగాలంకరణ)-నిర్వహించారు.ఏఏటీఎమ్ వ్యవస్థాపకులు డా.నామాచంద్రబాబునాయుడు ఈ మేరకు వివరాలను తెలిపారు.కార్యక్రమాన్నినటి సాయిలక్ష్మి చాగంటి సమన్వయం చేసారు.

## సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్. కుల్గామ్, దోడాలో 2 కొత్త కేంద్రాలతో సేకరణ ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వాల్నట్స్, రాజ్మా, యాపిల్, బ్లాక్ మోరెల్స్ (గుచ్చి), కాలా జీరా మరియు ఇతర ప్రామాణికమైన హిమాలయన్ డిలైట్ల సేకరణ కోసం మరో 2 ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్స్ (ప్రొక్యూర్మెంట్ ఫెసిలిటేషన్ సెంటర్)ను ఏర్పాటు చేయడం ద్వారా సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ తన సేకరణ ఛానెల్ని నేరుగా కుల్గాం మరియు దోడా రైతుల నుండి మరింత బలోపేతం చేస్తోంది. ఈ కొత్త స్థానాలతో, ఇప్పుడు సర్వేశ్వర్ ఫుడ్ జమ్మూ మరియు కాశ్మీర్ ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో 12 ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్లను నిర్వహిస్తోంది, జమ్మూలో 7 మరియు కాశ్మీర్లో 5. ఈ చౌపల్స్ అన్నీ శిక్షణ పొందిన స్థానిక రైతులచే నిర్వహించబడుతున్నాయి, వారు స్థానిక వ్యవసాయ సంఘం వారి స్థానిక భాషలో సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి సహాయం చేస్తారు. ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్స్-సర్వేశ్వర్ ఫుడ్స్ ప్రొక్యూర్మెంట్ ఫెసిలిటేషన్ సెంటర్ 2 లక్ష్యాలతో స్థాపించబడింది: మొదటిది, అనవసరమైన లీకేజీలు, జాప్యాలు మరియు లాజిస్టికల్ సవాళ్లను తొలగించడం ద్వారా కొనుగోళ్లను వేగవంతం చేయడం మరియు సజావుగా చేయడం మరియు రెండవది, పంట చక్రం ప్రారంభం నుండి రైతులతో పరస్పరం సహకరించుకోవడం. సాగు యొక్క ప్రతి దశలో, మరియు పూర్తి ప్రోత్సాహాన్ని అందించండి. ఈ సందర్భంగా సర్వేశ్వర్ గ్రూప్ చైర్మన్ రోహిత్ గుప్తా ఇలా వ్యాఖ్యానించారు: మరో 2 ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్సత్ కుల్గామ్ మరియు దోడా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించినందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్స్ ఇప్పటివరకు గొప్ప విజయాన్ని సాధించాయి మరియు వారి లక్ష్యాలను చాలా బాగా సాధించాయి, రైతుల ఇంటి వద్ద ఈ ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్స్ ఉండటం వల్ల, రైతులు ఉత్పాదకతను పెంచుకోగలిగారు, నాణ్యతను మెరుగుపరుచుకోగలిగారు, నష్టాన్ని నిర్వహించగలుగుతారు మరియు మెరుగైన ఆదాయాన్ని పొందగలిగారు. . మరోవైపు, ఈ ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్స్ మరింత సమర్థవంతమైన సేకరణ ఛానెల్ని సృష్టించడం ద్వారా, సేకరణ ప్రక్రియను చాలా వరకు సులభతరం చేస్తాయి, లావాదేవీ ఖర్చులను తగ్గించాయి మరియు మొత్తం సరఫరా గొలుసును మెరుగుపరిచాయి.



జూబ్లీహిల్స్ నియెజకవర్గంలోని మధుర నగర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న శిగ సైదులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా బోరబండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రసాల నరసింహ శుక్రవారం ఆయనను కలిసి శాలువా కప్పి సత్కరించారు.

**హైదరాబాద్, మేజర్న్యూస్**



నిమ్స్ హాస్పటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నా చర్లపల్లి డివిజన్ కి చెందిన రాజేశ్వర్ రెడ్డి అమ్మ కమలను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితి ని డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కే కాలనీ,విద్యా మారుతి కాలనీల మధ్య ఉన్న హద్దు పై ఇరు కాలనీల మధ్య శుక్రవారం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ సయోధ్య కు కృషి చేశారు ఈ సంధర్భంగా విద్యా మారుతీ కాలనీలో మజీద్ వెనక నుంచి డ్రైనేజీ పైప్ లైన్ వేయకుండా కాలనీ వాసులకు,మజీద్ వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరు కాలనీల వాసులు,డివిజన్ నాయకులు పాల్గొన్నారు..

## ఛాంపియన్స్ ఆఫ్ ఛేంజ్-2024 అవార్డు అందుకున్న మహేష్ రెడ్డి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త మహేష్ రెడ్డి ఛాంపియన్స్ ఆఫ్ ఛేంజ్-2024 అవార్డు అందుకున్నారు. ముంబైలోని గ్రాండ్ హయత్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో మహేష్ రెడ్డికి విశ్రాంత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనింగ్ వ్యా పారం చేసే తాను అటు ఆధ్యాత్మిక, ఇటు సామాజిక కార్యక్రమాల కోసం చేసిన కృషికి గాను ఈ అవార్డును అందుకోవడం ఎంతో సం తోషంగా ఉన్నదన్నారు. తన ద్వారా లక్ష మందికి ఉపాధి కల్పించాలనే ధ్యేయంతో ముందుకు వెల్తున్నానని. అనేక వైద్య శిబిరాలు, పేదలకు సహాయాలు చేసినందుకు గాను తనకు గుర్తింపు రావడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.

# నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత్ వెలుగుతుంది




హైదరాబాద్, మేజర్ న్యూస్: విక్షిత్ భారత్ కోసం దేశానికి వృాఎద్ధితో పాటు స్థిరత్వాన్ని అందించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృాఎత్వంలోని భారత ప్రభుత్వాన్ని సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) అభినందిస్తుంది. సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ), మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ సిమెంట్ లిమిటెడ్ అధ్యక్షులు నీరజ్ అఖౌరీ, సిమెంట్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (సీఎంఏ), మేనేజింగ్ డైరెక్టర్, జెఎస్ డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ పార్త్ జిందాల్ మాట్లాడుతూ భారతదేశ సుస్థిర వృాఎద్ధి అవసరాలతో ప్రజల ఆకాంక్షలను సమతుల్యం చేసే దిశగా సామాజిక, ఆర్థిక సమ్మేళనంపై దృాఎష్టి సారించిన 2024-25 మధ్యంతర బడ్జెట్ కోసం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ను మేము అభినందిస్తున్నాము. ఈ బడ్జెట్ మధ్యస్థ మరియు దీర్ఘకాలిక దృాఎష్టిపై దృాఎష్టి సారించి వేగవంతమైన వృాఎద్ధిని కొనసాగించాలనే ఉద్దేశాన్ని కలిగి ఉంది. లాజిస్టిక్స్ సామర్థ్యాలను మెరుగుపరచడంలో మల్టీమోడల్ కనెక్టివిటీని పెంచడంలో సహాయపడే సిమెంట్ కారిడార్ల ను రైల్వే కింద ప్రకటించటాన్ని సిమెంట్ తయారీదారుల సంఘం స్వాగతించింది. దేశం యొక్క వృాఎద్ధి కథనంలో భాగస్వాములుగా ఉండాలనే మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము. ప్రకటిత బడ్జెట్ యొక్క ప్రధాన అంశం వేగం, ఆవిష్కరణ మరియు స్థాయి, ఇవి వాస్తవానికి భారతదేశ ఆర్థిక వృాఎద్ధి ఇంజిన్ను నడువుతున్నాయి. ఆర్థిక మంత్రి సమర్పించిన 2024-25 మధ్యంతర బడ్జెట్, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటైన భారత్కు శుభసూచకం. ప్రపంచ ఆర్థిక రంగం లో భారతదేశాన్ని బలీయమైన ఆటగాడిగా మార్చడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఏకీకృాఎతం చేసే ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృాఎద్ధి, గ్రామీణాభివృాఎద్ధి, పరిశోధన ఆవిష్కరణలతో కూడిన సమ్మిళిత వృాఎద్ధికి నిరంతర ప్రాధాన్యత ఉంది. సిమెంట్, మినరల్, ఎనర్జీ రంగాల కోసం - రైల్వే కారిడార్లను నిర్మించాలని గౌరవ మంత్రి చేసిన ప్రకటనను సీఎంఏ స్వాగతిస్తుంది. గృాఎహనిర్మాణం వంటి కీలక రంగాలకు కేటాయింపులు సరైన దిశలో అడుగులు వేస్తాయి, ఎందుకంటే ఈ రెండూ ఉపాధితో వృాఎద్ధిని ప్రోత్సహిస్తాయి. దేశం యొక్క భవిష్యత్తు వృాఎద్ధికి స్పష్టమైన దిశానిర్దేశం చేసినందుకు ఆర్థిక మంత్రిని సిమెంట్ రంగం అభినందిస్తుంది.

# డీప్‌టెక్ టెక్నాలజీల బలోపేతంపై హర్షం

## టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ శాంతన్ పాల్



హైదరాబాద్, ఫిబ్రవరి 2, 2024: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో రక్షణ ప్రయోజనాలే లక్ష్యంగా డీప్‌టెక్ టెక్నాలజీలను బలోపేతం చేయడంపై టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీడాక్టర్ శాంతను పాల్ హర్షం వ్యక్తం చేశారు. 'ఆత్మనిర్భర్ భారత్'ను వేగవంతం చేయడంలో భాగంగా ఈ పథకాన్ని ప్రకటించారన్నారు. ఈ బడ్జెట్ ను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇది రక్షణ సంస్థలు, విద్యాసంస్థలు, ఇండస్ట్రీ మధ్య భాగస్వామ్యాన్ని సులభతరం చేస్తుందన్నారు. ఈ రంగాలు నైపుణ్యం కలిగిన సామర్థ్యం పెంపుపై దృాఎష్టి సారించనున్నాయని తెలిపారు. ఈ మూడు రంగాలు పాఠ్యాంశాలను రూపొందించడానికి తప్పనిసరిగా సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్‌సెక్యూరిటీ, డెవాప్స్, స్పేస్‌టెక్ లో అత్యాధునిక రక్షణ సాంకేతికతలు, సంబంధిత నైపుణ్యంలో జ్ఞాన మార్పిడిని ప్రోత్సహించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పునాదిగా ఉంటుందన్నారు. ఇది రక్షణ సాంకేతికతలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇది భారతదేశ వృాఎద్ధి కథనంలో స్వావలంబనకు, ప్రపంచ మార్కెట్ కోసం నిపుణులను తయారు చేయడానికి ఉత్ప్రేరకంగా పని చేస్తుందని పేర్కొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్



నాచారం, మేజర్‌న్యూస్ : సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్. మీర్‌పేట్-హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ ఫేజ్-1 లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలు తమ కాలనీలలోని సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అధికారులు అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షునికి అభినందనల వెల్లువ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అనుబంధ విభాగమైన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కొండేటి శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపిన గన్ ఫౌండ్రీ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బీశ్వ దంపతులు. ఈ మేరకు నాంపల్లి లోని రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు బీశ్వ ఓం ప్రకాష్ నూతన అధ్యక్షుడిని కలిసి పూల బొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. రాష్ట్రంలోని దళితుల సమస్యల పై రాజీలేని పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఐఎన్‌టియుసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులుగా వి.ఎస్. ప్రకాశ్‌రెడ్డి




నాచారం, మేజర్‌న్యూస్ : ఐఎన్‌టియుసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులుగా వి.ఎస్. ప్రకాశ్‌రెడ్డి నియమితులయ్యారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాప్రా సర్కిల్ నాచారం డివిజన్‌కు చెందిన వి.ఎస్.ప్రకాశ్‌రెడ్డిని రాష్ట్ర ఐఎన్‌టీయుసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర లేబర్ సెల్ ఛైర్మెన్ ఆర్. ప్రకాశ్‌గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా వి.ఎస్.ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతు కార్మిక సమస్యలను పర్కిరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఐఎన్‌టియుసీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ఐఎన్‌టీయుసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర లేబర్ సెల్ ఛైర్మెన్ ఆర్. ప్రకాశ్‌గౌడ్‌కి ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్ హర్షం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పల్లె నాగేశ్వర్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్ హర్షం ప్రకటించారు. తెలుగు నేలపై న్యాయ.వ్యవస్థ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ గలిగిన పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన న్యాయవాదిని హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించడం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృాఎతజ్ఞతలు తెలిపారు.

# కోదండరాంపై బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజలందరినీ జేఏసీ పేరుతో ఏకం చేసి ఉద్యమాన్ని ఒంటిచేత్తో నడిపిన ప్రొఫెసర్ కోదండరాంను ఎమ్మెల్సీ కాకుండా బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తీవ్రంగా ఖండిస్తుందని చైర్మన్ చీమ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగులోని దేశోద్ధారక భవనంలో ఉద్యమ కారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోదండరాం లేకుంటే కెసిఆర్ సీఎం, కేటీఆర్, హరీష్ రావు ,కవితలు ప్రజా ప్రతినిధులు అయ్యేవారా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన 10 ఏళ్ల పాలనలో ,ఉద్యమకారులను తీవ్ర అవమానాలకు గురి చేస్తూ పాలించాడని అన్నారు. ఉద్యమకారుల వల్లనే గత ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసిన విషయం గుర్తించాలని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమ రథసారథిని గుర్తించి ఎమ్మెల్సీ పదవిని ఇవ్వడంతో ఉద్యమకారుల ఆత్మ ఆనందమయమైందని చెప్పారు. బిఆర్ఎస్ కుట్రలతో ఈ ఆనందం మూడు నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయిందని ఆవేదన చెందారు. తమ దుశ్చర్యలను మానుకో పోతే ఉద్యమకారుల చేతిలో భవిష్యత్తులో తీవ్ర పరాభవం తప్పదని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ కుట్రలకు చెక్ పడే విధంగా, ఉద్యమ రథసారదనకి రాజ్యసభ కట్టబెట్టి తన గౌరవాన్ని మరింతగా పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తమ కుట్రలను విరమించుకోకుంటే ఉద్యమకారుల ఫోరం నేతృాఎత్వంలో వేలాది మందితో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయ భవనాన్ని ముట్టడిస్తామని చీమ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు గుర్జని వెంకటేష్ గౌడ్,ఉండాటి లాలయ్య ,పి జ్యోతి రెడ్డి ,కొంతం వీరస్వామి, బి ఇంద్ర కుమార్, జంగా సుదర్శన్ ,కే నరేందర్ గౌడ్ ,కొంత యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డిపాజిట్లు, ఆస్తులలో గుర్తించదగిన వృద్ధితో మూడో త్రైమాసికంలో చక్కటి పనితీరును నివేదించిన ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బి

హైదరాబాద్, మేజర్ న్యూస్: 2023తో ముగిసిన త్రైమాసికంలో కీలకమైన బిజినెస్ హైలైట్లను ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ పంచుకుంది. డిపాజిట్లు బలమైన వృాఎద్ధిని చూపాయి: మొత్తం డిపాజిట్లు ఇయర్ ఆన్ ఇయర్ 29% మరియు క్యూ ఆన్ క్యూ 3% వృాఎద్ధిని సాధించాయి, డిసెంబర్'22లో రూ.23,203 కోట్ల నుండి రూ.29,869 కోట్లకు మరియు సెప్టెంబర్'23లో రూ.29,139 కోట్లకు చేరాయి. కాసా (కరెంట్ అకౌంట్ సేవింగ్స్ ఖాతా) ఇయర్ ఆన్ ఇయర్ 24% మరియు క్యూ ఆన్ క్యూ 8% పెరుగుదలతో మొత్తం రూ.7,549 కోట్లతో ఆకట్టుకునే వృాఎద్ధిని సాధించింది. కాసా మొత్తం డిపాజిట్లలో 25.3%ని కలిగి ఉంది, ఇది సెప్టెంబర్'23లో 24.1% నుండి పెరిగింది. అసెట్ గ్రోత్, లోన్ బుక్ విస్తరణ: స్థూల రుణ పుస్తకం ఇయర్ ఆన్ ఇయర్ 27% మరియు క్యూ ఆన్ క్యూ 5% యొక్క బలమైన వృాఎద్ధిని సాధించింది, డిసెంబర్'22లో రూ.21,895 కోట్ల నుండి రూ.27,791 కోట్లకు మరియు సెప్టెంబర్'23లో రూ.26,574 కోట్లకు చేరుకుంది. చెల్లింపులు రూ.5,675 కోట్లుగా ఉన్నాయి, ఇది ఇయర్ ఆన్ ఇయర్ 17% పెరుగుదల మరియు క్యూ ఆన్ క్యూ స్వల్పంగా 1% తగ్గుదలని ప్రతిబింబిస్తుంది. సరసమైన హౌసింగ్ అత్యుత్తమ పనితీరును ప్రదర్శించింది, ఇయర్ ఆన్ ఇయర్ 73% మరియు క్యూ ఆన్ క్యూ 10% వృాఎద్ధితో రూ.595 కోట్ల అత్యధిక త్రైమాసిక చెల్లింపులను సాధించింది.

# విద్యార్థుల మనో వికాసానికి

# క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి

## కొలన్ హన్మంత్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థుల మనో వికాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, దేశానికి ఆదర్శప్రాయంగా క్రీడాకారులు నిలవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో కాసాని కౌసల్య ముదిరాజ్ మెమోరియల్ 49వ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో యువత రాణించడం వల్ల భవిష్యత్తులో వారికి మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# వనస్థలిపురం నూతన సిఐకి జాగృతి ఘన స్వాగతం

## శాలువాతో సత్కరించిన పలు ప్రజా సంఘాల నాయకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా స్పెషల్ బ్రాంచ్ నుంచి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన 2009 బ్యాచ్ సిఐ రవికుమార్కు జాగృతి అభ్యుదయ సంఘం తో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు వారి కార్యాలయంలో కలిసి దుశ్శాలువాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి సమాజంలో ఇప్పటికి అతి కొద్ది శాతం మందిలోనే నేర ప్రవత్తి ఉందని, వారి బలగం, ప్రభావం పెరగకుండా విచ్చిన్నం చేస్తు పైరవీలకు, ఒత్తిళ్లకు లొగకుండా నేరగాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ శాంతి బధ్రతలు పరిరక్షించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సమాజ హిత, సేవా కార్యక్రమాలకు హాజరవుతు తన వంతు సహకారం అందిస్తానన్నారు. సిఐ స్థానంలో తాత్కాలిక విధులు నిర్వహించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకట్ను జాగృతి సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా హాజరైన పెద్దలు మాట్లాడుతూ సమాజంలో పోలీసుల పాత్ర చాలా ముఖ్యమైనదని, పోలీసులు పౌరులతో మిత్రులుగా మెలగవలసి ఉంటుందని తెలియజేస్తు కొత్త సిఐ నేతృత్వంలో వనస్థలిపురం నేర రహిత ప్రాంతంగా రూపొంది శాంతి బధ్రతలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. స్వాగత కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తో పాటు బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, ప్రముఖ వాస్తు నిపుణులు పెంటపాటి కృష్ణాదిశేషు, వనస్థలిపురం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోచంపల్లి శ్రీధర్రావు, వనస్థలిపురం భక్త సమా జం అధ్యక్షులు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, ప్రముఖ యోగా గురువు ఇస్మాయిల్, శ్రీ రంగనాథ్, యాదా రామలిం గేశ్వర్రావు, శ్రీరాములుగౌడ్, ఓబులేష్యాదవ్, ఎస్.ఐజగన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ స్ఫూర్తి 19వ వార్షికోత్సవం

## లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కమలానగర్ స్ఫూర్తి



కాప్రా, మేజర్న్యూస్ : జిల్లా 320 సి,19వ చార్టర్ నైట్ ( వార్షికోత్సవం) సందర్భంగా స్ఫూర్తి అధ్యక్షురాలు లయన్ మల్క రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె హరీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ స్ఫూర్తి వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత లయన్ పజ్జురి మణిపాల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ స్ఫూర్తి అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు, కొమరవెల్లి దేవస్థానం పాలకమండలి నూతన అధ్యక్షునిగా నియమితులైన లయన్స్ క్లబ్ సభ్యుడు లయన్ లక్ష్మారెడ్డి ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ వి కృాఎష్ణ ప్రసాద్, లయన్ డా. లక్ష్మీ మూర్తి, లయన పి మధుసూధన్ రెడ్డి, లయన్ కె ఇన్నా రెడ్డి, లయన్ వివి గిరి, మాజీ కార్పొరేటర్ లయన్ పజ్జురి పావని మణిపాల్ రెడ్డి, లయన్ వెంకటకృాఎష్ణారెడ్డి, లయన్ వెంకటేశ్వ రరావు, లయన్ కృాఎష్ణమూర్తి, లయన్ అమ్మను శాస్త్రులు, లయన్ భాస్కర్ రెడ్డి, లయన్ పి సూర్యనారాయణ, , కృాఎష్ణ మూర్తి, లయన్ పి రాజేంద్ర ప్రసాద్ రాజు, లయన్ డి హరి కృాఎష్ణ రెడ్డి, లయన్ కె నర్సింహ, లయన్ కశ్యపి రెడ్డి, లయన్ రాఘవరెడ్డి, లయన్ జ్యోతిర్మయ చారి, లయన్ మదన్, లయన్ వంజరి ప్రవీణ్, లయన్ సాంబశివరావు, లయన్ రాజిరెడ్డి, లయన్ రాజు, లయన్ సింగం రాజు, లయన్ రేవతి, లయన్ పద్మ, లయన్ యశోద, లయన్ మీరా, లయన్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా పోలిశెట్టి సతీష్



సనత్నగర్, మేజర్న్యూస్: ఈరోజు ఎస్సార్ నగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా పోలిశెట్టి సతీష్ భాద్యతలు తీసుకున్నారు . ఈయన ఇప్పటివరకు బంజారా హిల్స్ ఎస్హెచ్ఓగా పని చేసి బదిలీపై ఎస్అర్ నగర్ స్టేషన్కు వచ్చారు. శుక్రవారం వరకూ ఇక్కడ డ్యూటీలో ఉన్న ఎస్హెచ్ఓ పివి రాంప్రసాద్ రావు బదిలీపై ట్రైనింగ్ సెంటర్కు వెళ్తున్నందున క్రొత్తగా డ్యూటీలో జాయిన్ అయిన పోలిశెట్టి సతీష్ను తన కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. ఈ రోజు రిలీవ్ అయిన ఎస్హెచ్ఓ, పీవీ రాంప్రసాద్ రావుని, ఎస్హెచ్ ఓ సతీష్, అడ్మిన్ ఎస్ఐ రవి రాజ్, ఎస్ఐ శ్రవణ్ కుమార్, స్టేషన్ సిబ్బంది పూలమాలలతో సత్కరించారు. తమకు జరిగిన సత్కారానికి ఎస్హెచ్ఓ పోలిశెట్టి సతీష్, పివి రాంప్రసాద్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాచార పౌర సంబంధాల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : సమాచార పౌర సంబంధాల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం (ఐ అండ్ పిఆర్ యూనిట్) క్యాలండర్-2024 యొక్క వాల్ క్యాలండర్-2024 ఆవిష్కరణ కార్యక్రమం సమాచార కార్యాలయం బోర్డు రూమ్లో ఉన్నతాధికారులు, సిబ్బంది సమక్షంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె. అశోక్రెడ్డి ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో సమాచార శాఖ యొక్క ప్రాముఖ్యతను, ఉద్యోగుల యెక్క విధి నిర్వహణ, బాధ్యతల గురించి అభినందిస్తూ కమిషనర్ అమూల్యమైన సూచనలు సిబ్బందికి సూచిస్తూ, మన శాఖకు గుర్తింపు తీసుకువచ్చే విధంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు డి. జితేందర్, కార్యదర్శి కె. అనిల్కుమార్, ట్రెజరర్ టి. దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు జి. శ్రీలతాదేవి, ఉమేష్ బాజ్పేయి, జాయింట్ సెక్రటరీలు ఎం. మీనాక్షి, ఆర్. నరేష్, సి. నాగరాజు, పబ్లిసిటీ సెక్రెటరీ వి. ఇందిర, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి. రాజు, ఇ.సి. మెంబర్స్ ఎస్. సంగీత, టి. స్వర్ణలత, ఎన్. రాజ్కుమార్, ఎంఎ మజీద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిషనర్ క్యాలెండర్-2024ను ఆవిష్కరిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఉన్నతాధికారులు కిశోర్బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అదనపు సంచాలకులు), సంయుక్త సంచాలకులు డిఎస్ జగన్, డి. శ్రీనివాస్, కె. వెంకటరమణ, ఎన్. వెంకటేశ్వర్రావు, ముర్తుజా, రాధాకిషన్, వై. వెంకటేశ్వర్లు, సమాచార శాఖ సిబ్బంది పాల్గొని క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ప్రజా చైతన్యం, ఐక్య పోరాటాలే గద్దర్‌కు నిజమైన నివాళి

## తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కమిటి సభ్యుడు బెజ్జంకి ప్రభాకరాచారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా గాయకుడు గద్దర్, కాళోజీ నారాయణరావు లు ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో ముందుండి నడిచారని తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కమిటి సభ్యుడు బెజ్జంకి ప్రభాకరాచారి అన్నారు. సామాజిక తెలంగాణ కోసం ముందు వరుసలో ఉండి నాయకత్వం వహించిన మారోజు వీరన్న, తెలంగాణ రాష్ట్రం కోసం ఆడి పాడినందుకు పదిహేడు ముక్కలైన బెల్లి లలితక్క, తౌర్పూర్ అయిలన్న, ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు కనకాచారి, ఆకుల భూమయ్య వంటి వారి త్యాగం, అమరత్వంలకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విలువ, గౌరవం, ప్రాధాన్యత కల్పించకపోవడం విచారకరమని, ఈ విషయంలో తెలంగాణ ఉద్యమ కారులు ఇంతకాలం ఎందుకు మైనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రభావితం చేయడం కోసం మాత్రమే కామ్రేడ్ గద్దర్ పేర విగ్రహాల ఏర్పాటు, అవార్డులు ఇవ్వపూనుకోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. అవార్డు ప్రకటించగానే ఎగిరి గంతులేసినంత పని చేస్తున్నారని, పాలకుల స్వార్ద రాజకీయాలకు, ప్రయోజనాలకు ప్రజా క్షేత్రంలో పని చేసిన వారి పేరును ఉపయోగించుకోవడం కోసం కుట్ర జరుగుతుండవచ్చనే విషయాన్ని కొంత మంది గ్రహించ నిరాకరిస్తున్నారని బెజ్జంకి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఉద్యమ పార్టీ కాస్త ఫక్తు రాజకీయ పార్టీగా అవతారం ఎత్తి పది సంవత్సరాల పాటు అధికారం చెలాయించందన్నారు. అమరలు ఊసు లేకుండా చేశారని బెజ్జంకి ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ, నిస్పృహాలకు లోనైన ఉద్యమకారులు పాత పాలక పక్షం నుండి నయా, పాత పాలక పక్షానికి అధికారాన్ని బదలాయించడంలో కీలక భూమిక నిర్వహించారన్నారు. అటువంటి ఉద్యమకారుల మెప్పు కోసం అన్నట్లు గద్దర్ పేర పాలక పక్షం వల విసురుతోందని, గద్దర్ పేర విగ్రహాలు, అవార్డులు సరే, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, కాళోజీ నారాయణరావు నుండి ప్రొఫెసర్ జయశంకర్ వరకు తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన వారి మాట ఏమిటని, గద్దర్ తన చివరి పది సంవత్సరాల కాలంలో రాజ్యాంగం పరిధిలో పని చేసిండు కాబట్టి గద్దర్ కు విగ్రహాలు, అవార్డులు సరైనదంటున్నారు. అదే క్రమంలో ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, కాళోజీ నారాయణరావు, ప్రొ. జయశంకర్, బెల్లి లలిత, కనకాచారి, మారోజు వీరన్న, ఆకుల భూమయ్య, బెల్లి లలిత వంటి వారు కూడా ప్రజాక్షేత్రంలో పని చేసి ప్రాణాలు కోల్పోయిన వారే అటువంటపుడు వారిని అందరినీ ఏ సందర్భంలోను కనీసం స్మరించకుండా, గుర్తించకుండా , కేవలం ఒక్క గద్దర్ కు ప్రాధాన్యం కల్పించడం సమంజసమా అన్నారు. గద్దర్ ప్రజా ఉద్యమాలకు మొదలు కాదు, చివర కాదని, నడుస్తున్న కాలంలో, చరిత్రలో ఒక చిన్న పార్శ్వమే అన్నారు. అవునన్నా, కాదన్నా ప్రజల కోసం పని చేసిన వారి జ్ఞాపకాలను, త్యాగాలను ఎత్తి పట్టుకోవాల్సిన పని ఎవరు చేయాలి,అన్నపుడు దోపిడీ, పీడన, అణిచి వేతకు గురైన, అవుతున్న స్పూర్తిని పొందడం కోసం, భవిష్యత్ తరాలకు వారసత్వంగా అధించడం కోసం, పాలకవర్గం పీడిత వర్గాలకు నాయకత్వాలు ఆదర్శాలు లేకుండా చేయడం కోసం కూడా విగ్రహాలు, అవార్డులు పెట్టి కుట్ర రాజకీయాలు చేయవచ్చనే విషయాన్ని మనం గ్రహించాలని బెజ్జంకి సూచించారు. నిజంగా పాలకవర్గాలకుచిత్త శుద్ధి ఉంటె అమరులు కోరుకున్న ఆకాంక్షలు నెరవేర్చాలని, బియ్యాల జనార్దన్ నుండి గద్దర్ వరకు తెలంగాణ రాష్టం ఎందుకోసం డిమాండ్‌చేశారో ఆలక్ష్యాలను నెరవేర్చాలి. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సామ్యవాదం దిశగా సభ పెట్టకునే అవకాశం, నిరసన తెలిపే అవకాశం, మాట్లాడే అవకాశం కల్పించాలని భూమి విషయంలో కోనేరు రంగారావు సిఫార్సులు అమలు చేయాలని ఆకాంక్షించారు. భూమి విషయంలో కోనేరు రంగారావు సిఫార్సులు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు

భర్తీ చేయాలని, మూత పడ్డ పరిశ్రమలు తెరిపించాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు సబ్ ప్లాన్ అమలు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఓపెన్ కాస్టల స్థానంలో అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు తవ్వాలని, రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నాణ్యమైన విద్య, వైద్యం మారుమూల పల్లెలకు విస్తరించాలని, నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా పాలకులు పాలన చేయాలని ఆ దిశగా తెలంగాణ ఉద్యమకారులు పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం, ఒక ప్రక్క దేశంలో మతోన్మాద శక్తులు అధికారంలో కొనసాగతూ కుల, మత, ప్రాంతీయ భాషాపరమైన విద్వేషాలతో దేవ విచ్ఛిన్నానికి కారణమవుతున్నందున వారికి వ్యతిరేకంగా ప్రాజ చైతన్యం, ఐక్యత, పోరాటంలో భాగస్వామ్యం, కావడం మాత్రమే గద్దకు నిజమైన నివాళి అని బెజ్జంకి ప్రభాకారాచారి పేర్కొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్

- డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిచే వై.వి గౌడ్‌కు నియామకపత్రం అందజేత
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు , జడ్‌పిటిసిలతో కలిసి వై.విని సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈమేరకు డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి చేతులమీదుగా ఆయన శుక్రవారం నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి ప్రత్యేక అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.



ఈ కార్యక్రమంలో అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూధిని వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నట్లు వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు.ఎమ్మెల్యే కసిరెడ్డిచే డిసిసి ఉపాధ్యక్షులు వై.వి గౌడ్‌కు సత్కారం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా నియమితులైన యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని టిపిసిసి ప్రత్యేక అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వై.వి గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డి, కెఎన్‌ఆర్ యువసేన అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ నాయకులు సూధిని వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవనాయక్, నేనావత్ బాషనాయక్ తదితరులతో కలిసి వెంకటేశ్వర్లుగౌడ్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని వై.వి గౌడ్ వివరించారు.

# బల్దియా అధికారులతో చర్చా నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు బల్దియా మెయింటెనెన్స్ ఈ.ఈ. వెంకట శేషయ్య,డిప్యూటీ ఈ.ఈ. రామకృష్ణలతో ప్రత్యేకంగా ఏమ్మెల్యే తన కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించి, పెండింగ్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని బల్దియా అధికారులను ఆదేశించారు.

# బడ్జెట్‌లో కనిపించని సబ్ కా సాథ్,సబ్ కా వికాస్

## జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్

చార్మినార్, మేజర్ న్యూస్:కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ లో సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ మాత్రం కనిపించలేదంటూ జానో జాగో (ముస్లింల అభివృాఎద్ధి వేదిక) సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ విమర్శించారు. సామాన్యుడితో ముడిపడిన ఆహారం, గ్యాస్, పెట్రోల్, యూరియా వంటి వాటికి కేటాయింపుల్లో అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. అంగన్వాడీలు, పంట బీమాకు కోత, ఉపాధి హామీ, పీఎం కిసాన్కు వంటి వాటికి కేటాయింపులు ఆశించిన రీతిలో లేవన్నారు. ఇవన్నీ సామాన్యుడితో ముడిపడివున్న రంగాలేనని ఆయన గుర్తుచేశారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అనే మోడీ సర్కార్ ఆచరణలో ఎన్నడూ ఆ దిశగా అడుగులేయలేదని, ప్రతి బడ్జెట్ కార్పోరేట్ వర్గాలకే అన్నట్లుగా కేటాయింపు చేస్తూ వస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో సైతం సామాన్యుడు పట్టన్నట్లుగా కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఆయన విమర్శించారు.

# వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 2) ః వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని, ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి మరుగుదొడ్లు ఏర్పాటుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లాలో కొత్తగా 428 నర్సు పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఆసుపత్రులతో పాటు ఎస్సీ,ఎస్టీ, బీసీ మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలల, సోషల్ వెల్ఫేర్, తెలంగాణ మైనార్టీ పాఠశాలలో నర్సులను నియమించనున్నట్లు తెలిపారు. వైద్యులు పనితీరు మెరుగుపర్చుకోవాలని, ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డీసీహెచ్‌ఎస్ రాజు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దామోదర్, ఆసుపత్రి ఇంచార్జీ సోమశేఖర్, వైద్యుడు లక్ష్మికాంత్‌రెడ్డి ఉన్నారు.